REGD. NO. M. 3152

31—10—52 శుక్రవారం

# పదహారణాల పచ్చి ఆంధ్రుడుగా శ్రీ సంజీవరెడ్డి

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 24 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 44 |
|---|---|---|

## తమిళ నాయకుల ప్రకటనలకు సంజీవరెడ్డిగారి సమాధానం

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవరెడ్డి గారిలో ఇంతమాత్రం, ఇంతధైర్యం ఇంతలోంచ రలో వస్తుందని ఎవ్వరూ ఆశించలేదు.

ఆంధ్రరాష్ట్రాన్ని గూర్చి ఆయన విలువైన దశలో అంతనిష్కర్షగా అభిప్రాయాలు వెలి బుచ్చి వుంటాడంటే నమ్మడం కష్టంగా వుంటుంది.

పదహారణాల పచ్చిఆంధ్రుడు, సర్కారు తెలుగువాడుగా, రాయలసీమ వాసి, పాత మంత్రివర్గీయుడు సంజీవరెడ్డిగారు అంతనిర్మొగమాటంగా ప్రకటన గావించాడంటే ఆశ్చర్యమే!

అద్భుతమేమరి! ఒకరి ప్రకటనా, ఇద్దరి ప్రకటనలా! గ్రామకాంగ్రెసు అధ్యక్షుడు మొదలు, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షునివరకు ఒక చేవుపన్యాసం, ఒక చేవిమర్శ! కడకు ఆంధ్రతో కలసిన మద్రాసురాష్ట్రానికి ముఖ్యమంత్రియైన రాజగోపాలాచారిగారికిగూడా అతీపరిశక్తి! తమిళ నాయకుల ఈవైఖరి, ఆంధ్రనాయకుల్ని ఆలోచనా పూరితుల్ని చేశాయేమో!

మరీ, మొన్న కర్నూలులో రాజగోపాలాచారిగారి విమర్శ, అంతకుముందు తమిళ కాంగ్రెసు అధ్యక్షుడు సుబ్బరాయన్ వాఖ్య, అనుదినం తమిళ లోకంనుండి వస్తున్న తీర్మానాల పరంపర, అణగివుండిన ఆంధ్రరాష్ట్ర ఆందోళనను రెచ్చగొడుతున్నవి.

### పార్వతీపురంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

పార్వతీపురం ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి కురుపాంరాజా శ్రీ వైరిచర్ల చంద్రచూడామణిదేవ్‌గారు విజయం పొందారు. దేవ్‌కు 34,217, లోక్ పార్టీ అభ్యర్థి చికటి పరశురామానాయుడుగారికి 10,218 ఓట్లు వచ్చాయి. గత పర్యాయం పరశురామానాయుడుగారు, యిప్పటి కాంగ్రెస్ అభ్యర్థి సోదరునిచే 17959 ఓట్ల తేడాతో ఓడిపోయ్యారు. ఆయన మరణం వల్ల ఈ ఉపఎన్నిక జరిగింది.

గానట్టి దానిపై అందరూ కలసి కేంద్రానికైనా ఏకాభిప్రాయానికి వచ్చి ఆ పిమ్మట కాంతయుతంగా ఆందోళన చేయడం సులువుగా వుంటుంది. అంతేగాని, ఎవరియిష్టం వచ్చినట్లువారు, వ్యక్తిగతిస్తే దానికి బలంవుండదు, విలువవుండదు. అందువల్ల కనీసం కమ్యూనిస్టులు మీకోర్కెకై అవకాశం లేకపోయినా, తక్కినవారందరు సమావేశమై ఒక నిర్దిష్టాభిప్రాయానికి రావడం దరు. మీహార—బెంగాలు సరిహద్దు తగాదాల మధ్యవర్తిత్వానికి యిద్దరున్న నెహ్రూకి, ఆంధ్రరాష్ట్రప్రశ్న వచ్చేసరికి వచ్చిపెద్ద గాడు గొంతులో పడ్డట్లువుండడం విచారకరం. విచారకరంపై, ఏకాభిప్రాయానికి రాలేని సందర్భాల్లో మధ్యవర్తిత్వం అవసరమౌతుందిగాని తక్కిన విషయాల్లో ఎందుకు? ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని పట్టుకొని పట్టుగొని లాంగ దీసేవిధంగా ఆంధ్రనాయకులు ఏకం కావలసి వుంటుంది.

సంజీవరెడ్డిగారితో ఎంతో పెద్ద మార్పు రానిదేగాని యింతటి ప్రకటన జరగదు. అన్ని విషయాల్లో ప్రభుత్వ విధానాలను గుడ్డిగా బలపరచి కాంగ్రెసునుగూడా బలహీనపరచ దమాని కేక కాంగ్రెస్ ప్రతిష్ఠాపాన్ని పొందేవిధంగా వర్తించడమూ అనే పరుస్థితి వచ్చాయి. ఆంధ్రరాష్ట్రంవిషయంలో, పార్టీల సమస్యలో యింతవరకు మంత్రివర్గానికి వంతపాడుతుండిన ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఈ ప్రకటనద్వారా స్వతంత్రించడానికి రెండవకే కారణంగావుంటుంది. సంజీవరెడ్డిగారు, మంచో చెడ్డో ప్రజల అభిప్రాయాలను



అంధ్రరాష్ట్ర సమస్య రొంపిలోకి అనవసరంగా దిగుతున్న శ్రీ రాజాజీ.

# రాజగోపాలాచారిగారి విమర్శలు, ఇతర నాయకుల వ్యాఖ్యలు అనవసర ఆందోళనను రేకెత్తిస్తున్నవి

వెంటనే ఆంధ్రరాష్ట్రం వస్తుందన్నప్పుడు కొంత నష్టమయినా ఒప్పుకున్నాము. కాని అది ఏడెనుసంవత్సరాలకుగాని రాదు అని తేలినప్పుడు చూస్తూ ఆంధ్రులకెందుకు అన్యాయం చేయాలి? అని సంజీవరెడ్డిగారు ప్రశ్నించారు. అందువల్లనే విభజనసంఘ సిఫార్సులను కాలదోసం పట్టింది, మద్రాసుపై మాకున్న హక్కులను వదులుకోము అని సంజీవరెడ్డిగారు స్పష్టంగా చెప్పారు.

మద్రాసునగరవిషయంలో అందరూ అంత పట్టుదలగా లేరు. అది అసలు ఆంధ్రరాష్ట్రంలో చేరాలనడంలో న్యాయముందనే మా. అదీగాక రాజధాని నగరంగాకూడా అందుబాటులోలేని మద్రాసు ఆంధ్రులకంత ప్రాశస్త్యంగా వుండదు. కాని అంతమాత్రాన అది తమిళుల సొత్తని, అది వారికి చెందాలంటే మాత్రం అంగీకరించేవారెవ్వరూ లేరు. కనీసం దానిని కేంద్రపరిపాలిత ప్రత్యేక రాష్ట్రంగానైనా వుంచడం అందరి అభిమతం.

స్వామిజీ నిరాహారదీక్ష నిరుపయోగకరమైంది. అది ప్రజలదృష్టిని అంతగా ఆకర్షించలేక పోయింది. సత్యాగ్రహాలు, నిరాహార దీక్షలతోగాకుండా, అన్ని పార్టీలకు, అన్ని మతాలకు, వర్గాలకు సంబంధించిన సమస్య అవసరం.

విభజన సంఘసభ్యులైన పరిహారం వగైరా విషయాల్లో ఆవశ్యకతలేకను తెలియజేసిన ప్రకాశం పంతులు, సంజీవరెడ్డిగారలు ఈ నాటికి ఏకాభిప్రాయాని కొచ్చారు. మద్రాసుపై మన కుండే హక్కులు వదులుకోదమే, అంటిపెట్టుకొని వుండదమా అటుంచి, న్యాయంగా రావలసినపరిహారం విషయంలో ఆంధ్రులకు న్యాయం జరగ దాన్ని వ్యతిరేకిస్తూ పంతులుగారి అభిప్రాయంతో సంజీవరెడ్డి ఏకీభవించారు.

వివాదగ్రస్తమైన ప్రాంతాల విషయంలో నెహ్రూనివేదిక నంత సమంజసంగా కనల



తమిళనాయకులకు చక్కని సమాధానం చెప్పిన ఆంధ్రకాంగ్రెస్ అధినేత శ్రీ సంజీవరెడ్డి.

గ్రహించారు. దాన్ని వ్యతిరేకించి కాంగ్రెసు పతనంగావించేబదులు, ప్రజాస్వామికంగా పోతరు పూర్తిమనమన్నట్టుగా తోస్తున్నది.

సంజీవరెడ్డిగారు వ్యతిరేకించడానికి కారణం

● కొరవ ఆఖరు పేజీలో

### కమ్యూనిజం విఫలమై తీరుతుంది!

★

బెట్రాండ్ రస్సల్, వాట్సన్, విక్టర్ ఫెడర్, డార్లింగ్టన్, యూవర్లే లచే కమ్యూనిజం ఎందుకు విఫలమై తీరుతుంది అనే ఆంగ్ల వ్యాసాలకు అనువాదం వచ్చేవారంనుండి 'జమీన్ రైతు'లో చదవండి.

విఖ్యాత తర్కశాస్త్రవేత్త, న్యాయశాస్త్ర ధురీణుడు, విజ్ఞాన శాస్త్రవేత్త, కార్మిక నాయకుడు, రాజకీయ సంపాదకుడు, జీవిత చరిత్ర రచయిత అయిన ఈ ఆర్గురు వారివారి దృక్పథాన్నుండి ఈ సమస్యపై తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతూ కమ్యూనిజం విఫలమై తీరుతుంది అని చెప్తున్నారు.

—సం. జ. రై.

## నేతిమిఠాయిగూడా!

భోజనము — టిఫనేగాదు, 5—11—1952 నుండి మా హోటలు ముందు నేతిమిఠాయి అంగడిగూడా ప్రారంభిస్తున్నాము. రకరకాలతీపులు, నవ్యరుచు. ఆర్డర్లుగూడా తీసుకొంటాం! ఒక్కసారి దయచేయండి.

యం. రామనాథ్ — మేనేజరు.

చంద్రభవన్ (పాత మాడరన్ కేఫ్)

పొగతోట సమీపం — నెల్లూరు

# మార్క్సిజానికి తిలోదకాలిచ్చిన స్టాలిన్ రష్యా!

● రచయితమాట

కమ్యూనిజము, కమ్యూనిస్టులయొక్క నిజస్వరూపము తెలియక అమాయక ప్రజలు చెడిపోతున్నారు. కమ్యూనిస్టుల మాటలనమ్మి మోసపోయేవాళ్లు కొందరు. కమ్యూనిస్టు ఏరోధులైన ధనికవాదుల పరివారంతో వంచింపబడేవాళ్ళు మరికొంతమంది. వీరికోసమే ఈ వ్యాసరచన. నిర్హేతుకమైన నూరుతిట్లకన్నా, సహేతుకమైన ఒక్క విమర్శ ఎంతో బాగా పనిచేస్తుంది. కమ్యూనిజం నాశనంకావాలంటే ప్రతిఒక్కరూ దాని నిజస్వరూపాన్ని తెలుసుకోవాలి. పట్టుమని పదిమందైనా దానివల్లవచ్చే ప్రమాదాల్ని తెలుసుకొని పదిమందికి తెలిపేటందుకు కంకణం కట్టుకుంటే నా ఆశయం పూర్తిగా సిద్ధించినట్లే.

★ అబద్ధాలపుట్ట కమ్యూనిస్టుకట్ట! ★

" అబద్ధాలపుట్ట - కమ్యూనిస్టుకట్ట " అనే ఆకర్షణీయమైన శీర్షిక క్రింద నేటి రష్యా స్వరూపాన్నిగూర్చి సీతారాం తెలియజేస్తున్నాడు. మార్క్సిజానికి, లెనిన్ పద్ధతులకు తిలోదకాలిచ్చి, స్టాలిన్ ఏవిధంగా నిరంకుశంగా వ్యవహరించింది ఈ వ్యాసాలలో వివరించబడుతుంది. రష్యానుగూర్చి స్వర్గధామంగా కలలుగని, మోసపోయేవారికి యదార్థాన్ని చెప్పడం కనువిప్పుగావించడం కాగలదని ఆశిస్తాము. ఈ వ్యాసాలలో రచయిత వెలిబుచ్చిన అన్ని అభిప్రాయాలతో సంపాదకుడు ఏకీభవించాల్సిన అవసరంలేదు. రష్యా నిజస్వరూపాన్ని పాఠకుల కందజేయడమే మా ఉద్దేశ్యం. ఇక వ్యాసం చదవండి.

—సం. జ. రై.

ఒకపద్ధతిని విమర్శించేటప్పుడు అంతకన్నా మంచిపద్ధతిని ఆదర్శంగాచూపాలి. అట్లు చేయలేనప్పుడు అది విమర్శ కానేరదు – దుండివాదమనో, మొండివాదమనో అనవలసి వస్తుంది. కమ్యూనిజాన్ని విమర్శచేసేముందు అంతకన్న ఆదర్శవంతమైన దేమున్నావుంటేమో తెలుసుకోవాలి. దానికి ప్రయత్నంచేద్దాం.

విమర్శ ప్రారంభంచేసేముందు కొన్ని పదాలకు సరియైనఅర్థాన్ని తీసుకోవాలి. ఇప్పుడు రష్యాలోవుండేపద్ధతిని, ప్రపంచములో చాలా చోట్లలవుండే కమ్యూనిస్టులు అవలంభించే పద్ధతినీ "సోవియటిజమ్" అందాము. మార్క్సు కమ్యూనిజాన్ని మన ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్చుకొని మనకు ఆదర్శంగా తీసుకుందాము. పేర్లల్లో చిక్కులేకుండా దీనిని "మార్క్సు కమ్యూనిజం" అందాము.

అన్యాయాలు, అత్యాచారాలు, అక్రమాలు లేకుండావుండడము అందరూ కోరతారు. సర్వమానవ సమానత్వాన్ని అధికసంఖ్యాకులు ఒప్పుకుంటారు. ఒకమానవుడు మరొకమానవుణ్ణి దోపిడీచెయ్యడం, ఒకరిచేత వెట్టిచాకిరిచేయించుకోవడం ధర్మవిరుద్ధమని దోపిడీచేసేవాడుకూడా నమ్ముతాడు. కాని స్వార్థంతో తనకు తప్పుఅని తోచినపనినే చేస్తాడు. పుట్టుకతోనే ఒకరికి మరొకరికి అంతరాలు యేర్పడడం, చదువుకొనే సౌకర్యాలలో, గుడ్డలలో, తిండిలో భేదాలుండటం అన్యాయమని రోజురోజుకు ఎక్కువమంది భావిస్తున్నారు. ధనవంతులైన కుక్కలుపైనలు ఆనవసరపు సెలవు 10,000 రూ. తీసుకురావడం, పేద గ్రాడ్యుయేటుకు ఏ పైరాల్ల ఉద్యోగం దొరకడంకూడా దుర్లభం కావటం అన్యాయముకాదని ఎవ్వరూ అనలేరు. అందుకనే ఆదర్శవంతమైన సమాజములో ఆర్థిక సమానత్వము వుండాలి అని అందరూ ఘోషిస్తారు. ప్రతి రాజకీయపార్టీ ఇటువంటి సమాజాన్ని నిర్మిస్తామని చెప్తుంది. అది యెంత వరకు చేయగలుగుతారో ఇక్కడ చర్చించడం లేదు. కమ్యూనిస్టులనబడే సోవియటిస్టులు అటువంటి సమాజాన్ని స్థాపిస్తామనిచెపుతూ ప్రజలను ఎంతెంత మోసంచేస్తున్నారో చూపడమే ఈవ్యాసపు ముఖ్యోద్దేశము.

మార్క్సు మహాశయుడు ఈనాడు బతికివుంటే తన పుస్తకాన్ని తగలబెట్టివుండేవాడు. నిరుపుట్టి ధనికవాదులను బలపరచేందుకు కూడా సంకోచించివుండేవాడుకాదు. లెనిన్ ఈనాటిరష్యాను చూడగలిగితే తాను ప్రారంభించి సాధించిన విప్లవాన్నే నిరసించేవాడు. ఆత్మహత్యకూడా చేసుకొనివుండేవాడేమో అని చెప్పవచ్చు. అంటే ఈనాటిరష్యా ఆ పూజ్య మహనీయుల సిద్ధాంతాలను విస్మరించి, వారు జీవితమంతా ఏ ఆశయాలకోసం పాటుబడ్డారో

**'సీతారాం'**

ఆ ఆశయాలను ఫలించనీకుండాచేశారు. అన్యాయాన్ని రూపుమాపుదామన్న రష్యాలో నేడు న్యాయానికి స్థానములేదు. అక్రమాలను అణగద్రొక్కుతామన్న రష్యాలో నేడు ధర్మానికి చోటులేదు. వారు నిరంకుశత్వాన్ని నిర్మూలిస్తామన్న రష్యాలో నేడు నోరువిప్పి మాట్లాడేందుకే వీలులేదు. జారు చక్రవర్తుల క్రింద బానిసలుగా పశువులుగా జీవిస్తుండిన ప్రజలను, సర్వమానవకోటికి ధనికవర్గ దోపిడీల నుంచి తప్పిస్తుందనుకొన్న రష్యాలో ఈనాడు పశువులతో సమానంగానైనా బతికేటందుకు అవకాశములేదు. భూస్వాముల క్రింద అణగద్రొక్కబడిన రైతులు ప్రభుత్వంక్రింద బలికాబోతున్నారు. తరతంగా మార్క్సు, లెనిన్‌లు ఆలోచించినదానికీ, ప్రయత్నించినదానికీ విరుద్ధంగా ఎందుకుజరిగిందో ఆలోచించకలిగితే జరిగిన కథవంతా పాంతంగా వింటేకష్టు తెలియదు.

మనము ఆదర్శంగాతీసుకొన్న కమ్యూనిజం లక్షణాలేమిటి? దానికీ ప్రస్తుత సోవియటిజానికీ (స్టాలినిజమ్) భేదమేమిటి? ఇది తెలుసుకోవా

● తరువాత 10-వ పేజీలో.



# చిత్రజగత్

మల్హర్

## చిత్రవిజయానికి 'సెక్స్' అవసరమా?

చిత్ర నిర్మాణాన్ని ఒక గౌరవప్రదమైన విజ్ఞానదాయక పరిశ్రమగానే నేను భావిస్తున్నాను. పైగా చలనచిత్రకళకే అభివృద్ధికి అవకాశాన్ని అందించి, మానవుడికి సంతోషాన్నిచ్చి, వచ్చే యుగాలవారికి ఈయుగ చరిత్రనిచెప్పే దారి త్రోవ సంపూర్ణంగా నిలిచేది, ఒక్క చలనచిత్రమే అని నేను నమ్ముతున్నాను. కళలన్నిటిని తనలోనే యిముడ్చుకొని, విశ్వరూపాన్ని చూపెట్టి ఆనందింపచెయ్యగల–తెలుగు ఒక్క చిత్రలోకంలోనేవుంది. అక్షరాస్యుల్నీ, నిరక్షరాస్యుల్నీ, పండితుల్నీ, పామరుల్నీ-సంతోషపెట్టగలిగేదీ, సందేశం యివ్వగలిగేది-ఒక్క చిత్రపరిశ్రమే. దీనినిమించిన ప్రచారసాధనం మరేదీ లేదు. ఈవిషయాలను యితరదేశ ప్రభుత్వాలు గుర్తించాయి. ఉపయోగంలోకి తెచ్చుకొని ఆపరిశ్రమ పెరుగుదలకి మంచి ప్రోత్సాహాన్ని, బలాన్ని అందించాయి.

కాని భారతప్రభుత్వంలోవున్న బాధ్యతగల వ్యక్తులు యీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పాటు చెయ్యడంపోయి రాళ్లువిసరడంచూస్తే ఆశ్చర్యం కల్గుతుంది. ఈ పరిశ్రమనుంచి పన్నులరూపేణా లక్షల్ని గుంజుతూటూ, ఈ పరిశ్రమపట్ల సవతి తల్లిప్రేమ కనపరచి, మొసలికన్నీళ్లుకార్చడం అన్యాయంఅని చెప్పాలి. ద్రోహమే అనాలి.

మద్రాస్ చీఫ్‌మినిస్టర్ సి. రాజగోపాలాచారి, కమేండర్-ఇన్-చీఫ్ జనరల్ కరియప్ప మొదలైన అధికారులు పరిశ్రమ్ని చిత్రాల నాణ్యతనుగుర్చి హెచ్చరిస్తూ ఉపన్యాసాలిచ్చారు. డబ్బు రాబట్టుకోవడంకోసం చిత్రనిర్మాతలు 'సెక్సు'కి ఎక్కువ ప్రాధాన్యతనియిచ్చి, ప్రేక్షకుల్ని పాడుచేస్తున్నారని అనడం–బాధ్యతారహితంగావుంది.

ఇక్కడ మనం గుర్తించవలసింది ఒక్కటే. చిత్రం డబ్బుచేసుకోవాలంటే సెక్స్ వుండాలి అని మీరు రిమార్కు చెయ్యడం సబబేనా?

సబబో కాదో తేల్చిచెప్పడమే నాముఖ్యోద్దేశం. అందుకే ఈవ్యాసం.

చాలామంది ప్రముఖ్యులు చిత్ర ఆర్థిక విజయానికి కారణం సెక్సే అని భావిస్తున్నారూ. అందువల్లే వాళ్లు చిత్రాన్ని సెక్సుతో నింపేస్తున్నారూ అని.

ఈ స్టేట్‌మెంటు తప్పు. సత్యదూరం. చూడండి.

ఆపలేచిత్రమైనా నాలుగురాళ్లు సంపాదించుకోవాలంటే అది సంసారపక్షంవాళ్లకి ఆకర్షణీయంగా వుండాలి. ఏపరిస్థితుల్లోనూ సంసారపక్షంవాళ్లకి సెక్సు చిత్రాలమీద ఆశకంటె ఏహ్యతే హెచ్చు. సెక్సు చిత్రాలమీదే కాదు, సెక్సు బుక్సుమీదకూడా అంతే.

సెక్సు ప్రాధాన్యత ఉన్న పుస్తకాలు సంసారపక్షంచేత ఎలా నిరాదరింపబడ్డాయో

● తరువాయి 9 వ పేజీలో



ఆవర్‌ఇండియావారి 'మై హోమ్'లో ఒకదృశ్యం.
నాగయ్య, దొరస్వామి, లింగమూర్తి యిందులో వున్నారు.

## తాజాకలం

★

● రాజ్ కపూర్ నిర్మిస్తున్న హిందీ చిత్రంకొరకు తెలుగువర్షన్‌కి 'ప్రేమలేఖలు' అని పేరుపెట్టారు.

● అకేసేతుని తన రెండవచిత్రానికి పెద్ద దాముకున్న ముక్కామల ఈ వార్త విని పాతాళుర్ని, మళ్లీ కొత్తపేరుని ఆలోచించడం ప్రారంభించారు.

● ఆలోచించగా-ఆలోచించగా ముక్కామలకి తన కొత్త పాంథికానికి 'బంగారు సంకెళ్ళు', 'పైసా'అన్న పేర్లు తోచాయి.

● విలన్ ముక్కామల ద్వితీయచిత్రంలో ప్రముఖపాత్రని నిర్వహించవలసివున్న జి. వరలక్ష్మి - "పైసా" అన్న పేరు చాలా బాగా వుందని సూచించిందట.

● ఈ ద్వితీయ చిత్రంలో హీరోగా ముక్కామల, విలన్‌గా యస్. వి. రంగారావు, మరోకపాత్రధారిగా రామశర్మ, తల్లీ కూతుర్లుగా వరలక్ష్మి కృష్ణకుమారి నటిస్తారని రూఢి అయినవార్త.

● 'మనదేశంపెళ్లి' షట్టింగ్‌టీలిల్యాని 'స్త్రీ' చేసేసింతర్వాతే, ముక్కామల కొత్త చిత్ర నిర్మాణానికి ఉపక్రమిస్తాడని తెలిసి— జర్నలిస్టు సంతోషిస్తూ డిజాస్టర్ చెక్కులరావ్మాదులంపురుతున్నారు.

● జెమినీవాసన్ హిందీలో నిర్మిస్తున్న 'మిస్ మాలిని' చిత్రాన్ని 'మిస్టర్ సంపత్' అన్న పేరుతో విడుదల చెయ్యాలనుకున్నారు.

● ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారి నెం 1 చిత్రంలో నాయికీ కృష్ణకుమారి కాదనీ, సావిత్రినిఆపాత్రకి నియోగించారని తెలుస్తోంది.

● ఈమధ్య సావిత్రిపైన, సావిత్రి తండ్రిపైన— 'రూపవాణి' పత్రిక చేస్తూన్న అసభ్య అసత్య విమర్శలన్ని మద్రాసులోని ప్రముఖ్యులైన నటీనటులు అసహ్యించుకోవడమేకాక, దానిపాఠకులే త్రతిరూలకనికవలకుస్తూ ఆ పత్రికపైతమఆదరాన్ని తగ్గిస్తున్నారని ఆంధ్రా హాలివుడ్‌లో అనుకుంటున్నారు.

● తరువాయి 9 వ పేజీలో


పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & ప్లీహను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నెం 85254 డు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి – కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరుకును





## భానుమతికి ఆరవస్థానం!

### బొంబయి పత్రిక జరిపిన అందాల పోటీలో నళినీజయంత్‌కు ప్రథమస్థానం

విఖ్యాత సినిమా పక్షపత్రిక 'ఫిల్మ్‌ఫేర్' ఇటీవల చిత్రసీమలోని సౌందర్యరాశులైన మొగ్గురు తారల ఎన్నికకు ఒక పోటీ జరిపింది. ఇందులో వారి అందాన్ని తేల్చినవారు దర్శకులు, నిర్మాతలు, నటీనటులు, ఛాయాగ్రాహకులు, ప్రధాన స్టూడియోలకు చెందిన గేట్ కీపర్లు మొత్తం 93 ఓట్లు పోలయ్యాయి. అందు నళినీజయంత్ ప్రథమంలో, నర్గీస్ ద్వితీయస్థానంలో, బీనారాయ్ తృతీయస్థానంలో వచ్చారు. వారికొచ్చిన ఓట్లవివరం చూడండి:- నళినీజయంత్ 25, నర్గీస్ 24, బీనారాయ్ 19, మధుబాల 10, కామినీకౌశల్ 6, భానుమతి 5, గీతాబాలి 2, మీనాకుమారి 1, నిమ్మీ 1 ఓట్లు వచ్చాయి.

ఛాయాగ్రాహకులు నర్గీస్, నళినీజయంత్‌లకు సమానంగా ఓట్లిచ్చారు. ఒక్క చేసుకునేవ్వరు ఎవ్వరికీ కినుక లేకుండా! దర్శకులు మాత్రం నర్గీస్‌కే ప్రాధాన్యమిచ్చారు! ఫోటోగ్రాఫర్లు మాత్రం అత్యధికంగా నళినీని అభిమానించారు. నటీనటులు గేట్‌కీపర్లు నర్గీస్ పైపే మొగ్గు చూపారు.

తెలుగుతార భానుమతికి ఫోటోగ్రాఫర్లు 3, నటులు 1, దర్శకులు 1 ఓట్లిచ్చారు.

దిలీప్ ఓటు చేయుటకు నిరాకరించాడు. 'అందం హృదయాంతరాళాన వుంటుందిగాని, ఆడదాని ముఖంలో కాదు' అని అతను వ్యాఖ్యానించాడు.

---


అన్నిరకాల అచ్చుపనులకు
జనతారైతు పవర్ ప్రెస్

తాజాకలం (4 వ పేజీకొరవ)

# "పిచ్చిపుల్లయ్య" హీరోయిన్?

● ఎన్. టి. రామారావు తాను నిర్మిస్తున్న 'పిచ్చిపుల్లయ్య' లో - కృష్ణకుమారికి ఒక వేషం ఉందనీ, అయితే ఇంతవరకూ విడుదలయిన ఆమె చిత్రాలగతి చూసి, ఆమెకున్న పేరు చూసి నిర్మాతలు మరొక స్టార్ వాల్యూ గల తార ఉంటేగాని [illegible] డిస్ట్రిబ్యూటర్లు, ప్రేక్షకులను ఆకర్షించలేదని ఆలోచనచేస్తున్నట్లు తెలుస్తోంది.

● మానవతి శంకరరెడ్డి - 'సంగా ప్రొడక్షన్సు' అనే కంపెనీ పేరిట 'పెళ్లిచూపులు' అనే చిత్రాన్ని 'విశ్వామిత్ర' డైరెక్టరుగా పేరుగొన్న 'ఆహుతి' డబ్బింగ్ డైరెక్టర్ జగన్నాథ్ దర్శకత్వాన ప్రకాష్ స్టుడియోస్‌లో నిర్మిస్తున్నారు.

● [illegible]



'నాయిల్లు'లో శారద, శివరాములుగా రాజకుమారి, నాగయ్యగారలు

[illegible]

## చిత్రజగత్

( 4 వ పేజీ కొరవ )

[illegible]

## చీఫ్ ఇంజనీరుతో రాఘవయ్యగారి చర్చ

[illegible]

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

O. S. No. 574 of 1952.

[illegible]

General Body of Creditors [illegible] 6-11-1952 [illegible] 11 [illegible]

—[illegible] దశరథరామిరెడ్డి, పిటీషనరు అడ్వకేటు.


# 2 వేలమందికి బహుమతులిస్తామని అదృష్టమేమీకోసం వెతుకుతున్నది

★ రెండువేలమందిలో మీరొకరు ఎందుకు కాకూడదు? ★

చిరునవ్వులతో మెరుసైన మహాలక్ష్మికి పెరమొగము పెట్టకండి ॥

పాచికవేయండి. స్వల్పమైన ఒక్క రూపాయతో అమూల్యమైన కానుకలు గెలువండి!

రు 60,000 - టిక్కెట్టు 1-కి రు 1-0-0 మాత్రమే - 60,000 టిక్కెట్లు

గెలువండి - 2000 బహుమతులు - గెలువండి

సప్లయిచేయుటకు చివరితేది 12-12-1952. టిక్కెట్లు కలుపుతేది 27-12-1952.

(Closing Date) (Drawal Date)

—: బహుమతుల వివరములు :—

| | |
|---|---|
| 1 మోటారుకారు | 15 వెండి గ్లాసులు |
| 1 మోటారుసైకిల్ | 18 అలారం గడియారాలు |
| 1 బంగారు వడ్డాణం (15 కాసులు) | 25 ఫ్యాన్ ఫోటో ఫ్రేములు |
| 1 బంగారు చంద్రహారం (10 కాసులు) | 50 వెంకటగిరి చీరెలు |
| 1 బంగారు చెయిన్ | 50 [illegible] |
| 1 రేడియో | 50 [illegible] |
| 1 ఇనుపపెట్టె | 50 [illegible] పెట్టెలు |
| 1 [illegible] | 50 గొడుగులు |
| 1 వెండికంచం (80 తు.) | 50 ఎవరెడి టార్చిలైట్లు (2 సెల్సు) |
| 1 వెండి మరచెంబు (50 తు.) | 100 ఫర్మాన్ ఫ్లాస్కులు |
| 1 చేతిగడియారం (15 జా.) | 100 [illegible] ఫోటో ఫ్రేములు |
| 1 (51) పార్కర్ ఫౌంటెన్ పెన్ | 100 [illegible] |
| 1 గోడగడియారం | 100 [illegible] ,, |
| 1 [illegible] (6' X 3½' X 2') | 100 లాంతర్లు |
| 1 [illegible] (5½' X 3' X 1½') | 100 [illegible] |
| 2 అద్దాలు (4' X 1½') | 200 ప్లాస్టిక్ [illegible] |
| 5 అద్దాలు (3' X 1') | 200 [illegible] |
| 5 అద్దాలు (2½' X 1') | 200 [illegible] |
| 5 బంగారు ఉంగరాలు | 200 [illegible] |
| 5 సిల్కు చీరెలు | 199 [illegible] |
| 6 సైకిల్సు | 2000 మొత్తం బహుమతులు |

శ్రీ బాలాత్రిపురసుందరీ లక్కీ ప్రైజు డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ

రిజిష్టరు నెం 28 / 52 రు

16/97, [illegible] అగ్రహారం – పోస్టుబాక్సు నెం 43 రు – నెల్లూరు.

మేనేజరు :- యం. వె. సుబ్రహ్మణ్యం.

పర:- ఏజంట్లు లేనిచోట్ల టిక్కెట్లు వలయువారు మనియార్డరు ద్వారా నేరుగా కంపెనీనుంచి టిక్కెట్లు పొందవచ్చును.

